విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 24 జులై, 2024. 4పేజీలు

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి వరాల జల్లు:మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : కేంద్ర బడ్జెట్‌లో రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించడం సంతోషకరమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇవ్వడంపై మంత్రినారాయణ హర్షం వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధికి 15వేల కోట్లు కేటాయించినట్లు ప్రకటించడం అభినంద నీయమన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలుకు చర్యలు తీసుకోవడంపై శుభ పరిణామన్నారు. అలాగే ఏపీలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం గొప్ప విషయమన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర,ప్రకాశం ప్రాంతాలకు నిధులు కేటాయించం ద్వారా ఆయా ప్రాంతాలు ఎంతోఅభివృద్ధి చెందుతాయన్నారు. సాధ్యమైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని నిర్ణయం హర్షనీయమన్నారు. విశాఖ– చెన్నై, బెంగలూరు–ఓర్వకల్లుపారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రోత్సాహం ఇచ్చిందన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర–కందుకూరు రూరల్ : కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజక వర్గంలోని పలు అంశాలను చంద్రబాబుతో ప్రస్తావిం చారు. కందుకూరులో తలపెట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను ఇంటూరి నాగేశ్వరరావు చంద్రబాబుకు రాతపూర్వకంగా తెలియజేశారు. ఇంటూరిని ముఖ్యమంత్రి ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని ఎమ్మెల్యే ఇంటూరి ప్రస్తావించిన విషయాలను సీఎం ఆసక్తిగా ఆసాంతం శ్రద్ధగా విన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యతపై ఎంపీ వేమిరెడ్డి హర్షం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు,అన్నిరంగాలఅభివృద్ధికి సీఎం నారా చంద్రబాబు నాయుడుకృషి ఫలితంగా మంగళవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇవ్వడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి భారీగానిధులు రాబట్టిన కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు రాష్ట్రానికి భారీ స్థాయిలో నిధులు రాబట్టేలా చేశాయని వ్యాఖ్యానించారు. సమర్థవం తమైన నాయకత్వం ఎలా ఉంటుందో సీఎం చంద్రబాబు చేసి చూపారన్నారు చంద్ర బాబునాయుడుఢిల్లీపర్యటనల ఫలితంగా రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం దక్కిందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం గొప్ప విషయమని,అలాగేభవిష్యత్తులోనూ రాజధాని నిర్మాణానికి సహాయం అందుతుందని కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటించడంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు కేటాయింపుపై ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో వెనుకబడిన రాయలసీమ ప్రాంతం, ప్రకాశం జిల్లా,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం ద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతా యన్నారు. అలాగే పారిశ్రామికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసేలా హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి,విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం ప్రకటించడం శుభపరిణామన్నారు.కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి ద్వారా కంపెనీలు ఏర్పడి వేలాది మంది యువతకు ఉద్యోగ ఉపాధి, అవకాశాలు దక్కుతాయని అన్నారు. పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్ట్, ఏపీ విభజన చట్టం అమలుకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నామని బడ్జెట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంపై ఎంపీ వేమిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో –నెల్లూరు : జిల్లాలో ఇసుక సక్రమ పంపిణీ, అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో మూడవ జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. నూతన ఇసుక విధానం గురించి మైనింగ్ ఉపసంచాలకులు శ్రీనివాస కుమార్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుర్తించిన ఇసుక యార్డ్ /స్టాక్ పాయింట్లు ఎక్కడా ఎటువంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా కేవలం రవాణా ఖర్చులు భరిస్తూ ఉచితంగా ఇసుకను ప్రజలకు అందించాలన్నారు. ఇసుక పంపిణీకు అదనపు పంపిణీ ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఇప్పటికే పల్లిపాడు స్టాక్ పాయింట్ లో ఇసుక పంపిణీ పూర్తయిందని, మర్రిపాడు, మినగల్లు స్టాక్ పాయింట్లలో వరుసగా 1,03,561 మెట్రిక్ టన్నులు, 17,743 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉన్నదన్నారు. అదేవిధంగా స్టాక్ పాయింట్ల లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక పంపిణీ, నిల్వల గురించి ఎప్పటికప్పుడు నివేదించేందుకు అవసరమైన అదనపు సిబ్బందిని నియమించు కోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణ మోహన్, ఆర్డిఓలు మాలోల, మధులత తదితరులు పాల్గొన్నారు.

లోపలి పేజీలలో....

పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి:కమిషనర్ ...4లో

అసెంబ్లీ ప్రతిష్టను భ్రష్టు పట్టించిన చరిత్ర జగన్‌ది :కోటంరెడ్డి ...3లో

కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : సముద్రతీర ప్రాంత మత్స్యకారుల సాంప్రదాయ జీవన విధానానికి ఇబ్బందులు లేకుండా కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేయాలని మత్స్యకారులు అధికారులను కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు ప్లాన్ ఖరారుపై జిల్లారెవెన్యూ అధికారి లవన్న, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్ ఆధ్వర్యంలోపర్యావరణప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈప్రజాభిప్రాయ సేకరణకు బోగోలు, విడవలూరు, మైపాడు, ఇందుకూరుపేట, ముత్తుకూరు తదితర మండలాల తీర ప్రాంత గ్రామాల నుంచి పలువురు మత్స్యకారులు పలు సంఘాలు హాజరయ్యారు. ఈసందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ దశాబ్దాలుగా సముద్ర తీర ప్రాంతాల్లో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న తమ హక్కులకు భంగం కల్గించకుండా ఈప్లాన్‌ను అమలు చేయాలని కోరారు. సిఆర్జెడ్ ఖరారులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రజాభిప్రాయ సదస్సులను తీర ప్రాంత గ్రామాల్లో నిర్వహిస్తే ఎక్కువ మంది మత్స్యకారులు హాజరయ్యేఅవకాశం ఉందని సూచించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మత్స్యకారులు అధికారులకు వివరించారు. కడలూరుకు చెందిన తమిళ జాలర్ల వల్ల తాముఇబ్బందులుపడుతున్నామని, తమ మత్స్య సంపదను వారు దోచుకెళ్తూ తమపై దాడులు చేస్తున్నారని, తమకు రక్షణ కల్పించాలని కోరారు. బకింగ్ హామ్ కెనాల్ పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. ఎస్‌టిలకు గుర్తింపు కార్డులు అందజేసి మత్స్యశాఖ ద్వారాసంక్షేమ పథకాలు అందించాలనికోరారు. సముద్రతీరంలో వున్న అడవులను కాపాడాలని, ఎటువంటి హాని కల్గించకుండా చూడాలన్నారు. మైపాడు బీచ్‌ని అభివృద్ధి చేయాలని, అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మత్స్యకారుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నామని, బోట్లను ఎస్సీ ఎస్టీలకు 60 శాతం, ఇతరులకు 40శాతం రాయితీతో ఖరీదైన బోట్లను చేపల వేట కోసం అందజేస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు జాలర్ల అక్రమ ప్రవేశాలపై జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోస్టల్ జోన్ మేనేజ్‌మెంటు ప్లాన్ ఖరారులో మత్స్యకారులు తెలిపిన అన్ని అభిప్రాయాలను వీడియో రికార్డు చేసి కేంద్ర పర్యావరణ శాఖ కు నివేదిస్తామని ఈఈ రాజ శేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్విరాన్‌మెంటల్ సీనియర్ ఇంజనీరు శాస్త్రి, పొల్యూషన్ బోర్డు అధికారులు,తదితరులు

బడ్జెట్‌లో రాష్ట్రానికి మేలు చేసిన కేంద్రం: ఏపి హంస

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్టాండర్డ్ డిడక్షన్ 50,000 నుంచి 75 వేలకు పెంపు ద్వారా ఉద్యోగులకు పెద్దగాన్యాయం జరిగేపరిస్థితి లేదని, చాలా సంవత్సరాలుగా ఉన్న 50,000 స్టాండర్డ్ డిడక్షన్ కొంత మార్పు అయితే జరిగిందని, మూడు లక్షల వరకు పన్ను మినహాయింపు ఇలాంటివి అన్నీకూడా ఉద్యోగులకు కొంత ఊరట మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకించి ఏపి పునర్నిర్మాణం కొరకుఈ బడ్జెట్లో మంచిగా కేటాయింపులు ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉంది అని ఏపిజెఐఫ్, ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు.

పదవులకోసం నేతల క్యూ

విశాలాంధ్ర–అనంతసాగరం : తెలుగు దేశం పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవితో భర్తీ చేయాలని అధిష్టానం జిల్లా తెలుగుదేశం పార్టీకి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆయా నియోజకవర్గాల్లోని మండలాల్లో తన సొంత సర్వేలో పార్టీ కోసం పనిచేసిన పేర్లు అధిష్టానం ముందు ఉంచినట్లు సమాచారం. అనంతసాగరం మండలం నుంచి తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు, తెలుగుదేశం మండల సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్ రెడ్డి, మెటుకూరు కృష్ణారెడ్డి నామినేటెడ్ పదవికి సిఫార్సు చేసినట్లు సమాచారం. ఈ ముగ్గురిలో నామినేటెడ్ పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాలి.

గ్రామ సభలకు స్పందన కరువు

విశాలాంధ్ర–అనంతసాగరం : అనంత సాగరం మండలంలోని సోమవారం నుంచి ప్రారంభమైన ప్రత్యేక గ్రామసభలకు జనాల్లేక స్పందన కరువై ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. మంగళవారం నిర్వహించిన సభలో అధికారుల తప్ప జనాలు లేక విలవిలాబోయిన గ్రామసభ. పంచాయతీ అధికారులు ముందుస్తుగా గ్రామాల్లో దండోరావేకపోవడమే దీనికి కారణమని తెలుస్తుంది. గత ప్రభుత్వంలో గ్రామ సభలకు ప్రజలు వెల్లువుగా వచ్చేవారని, ఈ ప్రభుత్వంలో గ్రామసభలు కు జనాభా రాకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రత్యేక గ్రామసభలు ముఖ్య ఉద్దేశం ఏందంటే మరుగుదొడ్ల నిర్మించడం, జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటి కి కుళాయి ద్వారా నీటి సరఫరా చేయడమే ముఖ్య ఉద్దేశం. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అయితే అధికారుల్లో చిత్తశుద్ధి లేదు.

ముగిసిన కౌలు రైతుల గ్రామసభలు

విశాలాంధ్ర–అనంతసాగరం : అనంత సాగరం మండలంలో జులై 12వ తేదీ నుంచి ప్రారంభమైన కౌలు రైతుల గ్రామసభలు మంగళవారంతో ముగిసినట్లు వ్యవసాయ అధికారి శ్రీనివాస చక్రవర్తి పేర్కొన్నారు. మండలంలోని చిలకలమర్రి, అగ్రహారం గ్రామాలలో కౌలు రైతు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా పంట సాగు హక్కు పత్రాలపై రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ప్రతి ఒక్క కౌలు రైతు పంట సాగు హక్కు పత్రాలు కచ్చితంగా తీసుకోవాలని అన్నారు. అనంతరంవేరుశనగ, మినుము, పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ సీజన్లో వీటికి పిచ్చిగారి చేయవలసిన మందులపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి రాజశేఖర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ మల్లెం కొండయ్య, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

రహదారులను బాగు చేసి జిల్లా ప్రజల అవస్థలను తొలగించాలి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని కోరిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నెల్లూరు జిల్లాలో పంచాయత్ రాజ్ శాఖ పరిధిలోనిచాలా రోడ్లుగత ఐదేళ్ళుగా ఎలాంటి నిర్వహణలేక తీవ్రంగా దెబ్బ తిన్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. రహదారుల నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో రోడ్లు దెబ్బ తిన్నాయని, దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ, మండల స్థాయి, జిల్లా స్థాయిలో వైద్యం, విద్య మరియు ఇతర అవసరాలు, రవాణాకుసంబంధించి గ్రామీణ ప్రజలకు ఈ రహదారులు ఎంతో ఉపయుక్తమన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులైన వరి, మొక్కజొన్న, హార్టికల్చర్, ఆక్వాకల్చర్,సముద్రఉత్పత్తులనుమార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడానికి గ్రామీణ రహదారులుచాలాఉపయోగపడతాయని తెలిపారు. అలాంటి రహదారులను బాగుచేసి జిల్లా ప్రజల అవస్థలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కోవూరునియోజకవర్గంలోఉన్న గ్రామీణరహదారులుతీరప్రాంత గ్రామాలకు రవాణా సదుపాయాన్ని అందిస్తాయని, అనేక గ్రామాలు బంగాళాఖాతం సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్నందున, తుఫానుల సమయంలో ఈ రహదారులు చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. కాబట్టి గ్రామీణ ప్రాంత రహదారులను బాగు చేసి జిల్లా, కోవూరు ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రిరహదారుల బాగుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెద్దిరెడ్డి పాపంపండే రోజు త్వరలోనే ఉంది: పఠాన్ సాబీర్ ఖాన్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన సైకో జగన్ నేడు తన పాపాలు బయట పడకుండా ఫైళ్లు కాల్చే పరిస్థితికి వచ్చాడు. మదనపల్లిలో సబ్ డివిజన్ రిజిస్టర్ కార్యాలయ దగ్గం జరిగిన ఘటన సిగ్గు చేటు అని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ అన్నారు. మంగళవారం నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు 11సీట్లకు పరిమితం చేసిన సైకో జగన్‌కి సిగ్గు రాలేదన్నారు. రాష్ట్రం ఈరోజు ఒక సురక్షితమైన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పురోగతి దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. మదనపల్లిలో సబ్ డివిజన్ రిజిస్టర్ కార్యాలయ దగ్గం జరిగిన ఘటన సిగ్గుచేటు అని సైకో జగన్ రెడ్డి పాపాల పెద్దిరెడ్డి గత 5సంవత్సరాలు చేసిన పాపాలు కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలు కూడా దగ్గం చేసే దౌర్భాగ్య పరిస్థితికి దిగజారారు. తంబళపల్లి, మదనపల్లి, పుంగనూరు, పీలేరుకి సంబంధించినపేద ప్రజల భూముల పట్టాలు, వైకాపా నాయకులు దోచుకున్న అక్రమ అసైన్డ్ భూముల కాగితాలు, వైకాపా అక్రమ మైనింగ్ ఫైళ్లు అన్ని వీళ్ళ బాగోతాలు బయట పడతాయని కాల్చేసే పరిస్థితికి వచ్చారు. జగన్ రెడ్డి గత 5సంవత్సరాలు తప్పుచెయ్యడం డైవర్షన్ పాలిటిక్స్ దానిని కప్పిపుచ్చడం చేసాడన్నారు. పైసమావేశంలో తెలుగుదేశం రాష్ట్ర ఎస్సిసెల్ అధికార ప్రతినిధి మతంగి కృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కనపాటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్జన–ఖచ్చితమైన ఉద్యోగ సముపార్జన

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కే “రామయ్య కోటి విద్యలు కూటి కొరకే సామెతను తిరగరాసి “కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కే” సంకల్పంతో విజయపథంలో కాలేజీని నడుపుతున్నామని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సోమవారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన నూతన బాచ్ ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. మారుమూల ప్రాంతమైనా తమ కాలేజీని ఎంచుకున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆ నమ్మకం వమ్ము కాకుండా మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వరుస్తామని రామయ్య భరోసా ఇచ్చారు. మెకానికల్, సివిల్ బ్రాంచి విద్యార్థులకు ఉపాధికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రమశిక్షణ, ఆటలు– పాటలు, చదువు, ఉపాధి అన్నిటా ప్రకాశాన్ని అగ్ర భాగాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్.సి. సి చాలా కాలేజీలలో ఉందని, నాలుగేళ్ల స్థాపనలో “ప్రకాశం”విద్యార్థులు రైఫిల్ షూటింగ్, ట్రెక్కింగ్ లో అగ్ర భాగాన నిలిచి తమ కాలేజీ సత్తాను చూపారని విజేతలను ఆయన ప్రశంసించారు. ప్లేస్ మెంట్స్ లో కూడా ప్రత్యేక ప్రణాళిక, శిక్షణతో పట్టణ కాలేజీలకు ధీటుగా ఉద్యోగాలను సాధిస్తున్నామన్నారు. సివిల్, మెకానికల్ విద్యార్థులకు అవకాశాలు:– కాలేజీ టెక్నికల్ డైరెక్టరు డా.కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లేస్ మెంట్స్ సాధన తో పాటు అత్యధిక ప్యాకేజీకి ఎంపికయ్యే ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ విద్యార్థులలో కనీసం రెండంకెల మందికి 10-12 లక్షల ప్యాకేజీ తో ఎంపికయ్యేలా శిక్షణకు సిద్ధం చేశామని డా. విజయ్ వెల్లడించారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభాన్ని అధిగమించి ఈ సంవత్సరం 85-90 శాతం విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయించామన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ సివిల్ విద్యార్థులను హుండాయ్, టీ.వీ.ఎస్ కంపెనీలలో 40 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం విశేషమన్నారు. ఫస్టియర్ హెచ్. ఓ.డి డా. సురియా మాట్లాడుతూ విద్యార్థులకు 24 గంటలు విద్యార్థుల సంశయనివృత్తికి అధ్యాపకులు అందుబాటులో ఉండడం విశేషమన్నారు. సభా నిర్వహణలో ఎస్ .ఎన్.మీరావలి, జి. ప్రసాదు డా. శైలేష్, హిమబిందు, సులోచన తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆఫీసులో నిర్వహించిన పూజా కార్యక్రమంలో విద్యార్థులు–తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర–ఉదయగిరి: మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి నెలవారి సెక్టార్ సమావేశం మంగళవారం జరిగింది ఈ కార్యక్రమం వైద్య అధికారులు డాక్టర్ ఎం.శివ డాక్టర్ న్. వినీత ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆర్.సి.హెచ్.పోర్టల్ నందు గర్భవతులు,చిన్నారుల నమోదు నమోదు చేసి అప్డేషన్ ఎప్పటికప్పుడు పి ఓ టి ఐ పూర్తిచేయాలని సూచించారు ప్రస్తుతం ఆశా కార్యకర్తలు చేస్తున్న ఇంటింటి ఎల్సిడిసి సర్వే కార్యక్రమాన్ని ఏ.ఎన్.ఎంలు ఎంఎల్‌హెచ్‌పిలు ప్రతిరోజు తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా అడల్ట్ బీ.సీ.జీ టీకాను అర్హులైన వారికి అందజేయాలని అన్నారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్త,ఏ.ఎన్.ఎం, పంచాయతీ సెక్రెటరీ గ్రామాలలో పారిశుద్ధ్యం డయేరియా కేసుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్.ఓ శివకుమారి,ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకట సుబ్బయ్య, పర్యవేక్షకులు చెన్నయ్య మీ,అంకమ్మ ,ఏ.ఎన్.ఎంలు,మగ ఆరోగ్య సహాయకులు అదితరులు పాల్గొన్నారు.

నిధులు రాబట్టడంలో చంద్రబాబు సక్సెస్

విశాలాంధ్ర–సీతారామపురం: కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు నిధులు రాబట్టడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యాడని సీతారాంపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు తెలిపారు 2024 కేంద్ర బడ్జెట్లో అమరావతి నిర్మాణానికి పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు కేటాయించడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరడంతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేటాయించిన నిధులు పార్లమెంట్లో సమావేశంలో ప్రకటించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలన్నారు

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ

విశాలాంధ్ర – మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షలలో మొదటి నాలుగు స్థానాలు సాధించిన కలిశెట్టి జ్ఞాపిక, ఇందూరు లక్ష్మిప్రసన్న,పవన్ కళ్యాణ్, వనం విజేతలకు చింతరెడ్డి సిద్ధారెడ్డి,జయమ్మల కుమారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి,ప్రవాస భారతీయుడయిన సుదర్శన్ రెడ్డి 12 వేల రూపాయల నగదు బహుమతులు,మెమెంటోలు అందజేశారు.పాఠశాల ప్రధానో పాధ్యాయుడి అభ్యర్థన మేరకు 22 వేలు విలువచేసే ప్రింటర్ ను పాఠశాలకు బహుకరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి,పాఠశాల అభివృద్ధికి సహకరించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానో పాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య, ంగేడుపల్లి సుబ్బయ్య,మల్లేశ్వరి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనధికార పొగాకు బ్యారన్లు లు నిర్మించడం చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: మంగళవారం పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఒంగోలు, ఎమ్. లక్ష్మణ రావు కందుకూరు వేలం కేంద్రం 27 ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వారు బోర్డు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారు అనధికార బ్యారన్ ల నిర్మాణం వలన కలిగే నష్టాలు రైతులకు వివరించాలని మరియు అలా నిర్మించడం చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకొని పొలాలు, బ్యారన్స్ లు అధిక ధరలకు లీసుకు తీసుకోవద్దని తెలియ చేసారు. అలా చేయడం వలన భవిష్యత్ ప్రశ్నార్ధకం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ విధిగా పచ్చి రొట్ట ఎరువులు విత్తనాలు చల్లాలని దీనివలన నేల సారవంతం అవడమే కాకుండా మంచి నాణ్యమైన పొగాకు పండుతుందని తెలిపారు.అంతే కాకుండా రైతు సోదరులు పొగాకు మందేలను ఎప్పటి కప్పుడు తిరగ తిప్పాలని లేకపోతే పొగాకు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని అనదికార బారన్ లు పొగాకు బోర్డు అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని, అలా నిర్మించడం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరమని తెలియ చేసారు. అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారు శాకవరం, వీర రాఘవుని కోట, పోకూరు గ్రామాలను సందర్శించి పచ్చి రొట్ట వేసిన పొలాలను పరిశీలించారు. అంతేకాకుండా పొగాకు బేరన్లు ల కండిషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 27వ పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి కె రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌లను పునరుద్ధరించాలి

: దళిత సంఘర్షణ సమితి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌లను వెంటనే పునరుద్ధరించాలని, దళిత గిరిజన యువకులకు రుణ సౌకర్యాలు కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. నెల్లూరు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వందళిత గిరిజన కార్పొరే షన్‌లను పూర్తిగా ఎత్తివేసారని తెలిపారు. కోట్లాది రూపాయిల డబ్బు తీసుకొని అమ్మ ఒడికి ఇతర కాంట్రాక్టర్లకు ఇచ్చారని తెలిపారు. ఫలితంగా దళిత గిరిజన యువకులు ఉపాధి అవకాశాలు లేక కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఎన్ఎస్ఎఫ్‌డిసి నిధులతోటి కోట్లాది రూపాయిలు భూమి కొనుగోలు పథకాలు, వాహన సౌకర్యాలు, ట్రాక్టర్లు, వందలాది మందికి ఆటోలు ప్రతి సంవత్సరం ఇచ్చేవారని తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చి తర్వాత అన్ని ఎత్తివేసారని తెలిపారు. అన్ని ఎత్తివేయడమే కాకుండా 27 సంక్షేమ పథకాలను రద్దు చేసారని అన్నారు. బడుగువర్గాలు అందరు కూడా టిడిపికి ఓటు వేసి గెలిపిస్తే ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్ ల గురించి పట్టించుకోలేదని తెలిపారు. కావున తక్షణమే చంద్రన్న ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీనయ్య, కె శివయ్య, జ్యోతి జాను, ఎనమల పోలయ్య, రఘు రామయ్య పాల్గొన్నారు.

కండలేరుడ్యామ్ గేట్ల మరమ్మత్తులు

నామినేషన్ ప్రక్రియలో పనులు ప్రారంభించాలి: బిజెపి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: కండలేరు డ్యామ్ గేట్ల మరమ్మత్తుల కోసం ప్రాజెక్ట్ అధికారులు నామినేషన్ ప్రక్రియలో పనులు ప్రారంభించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగ ఎస్సి ఎన్వి రమణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కండలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఒక గేటు పూర్తిగా మొరాయించి పనిచేయడం మానేసిందని రమేష్ పేర్కొన్నారు. కండలేరు జలాశయానికి నీరు వచ్చే సమయం ఆసన్నమైనందున నాలుగు పర్యాయాలు టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. గేట్ల మరమ్మత్తుల కోసం అత్యవసర పనుల కింద నామినేషన్ ప్రక్రియలోనైనా ప్రాజెక్ట్ అధికారులు గేట్లు మరమ్మతులు పూర్తి చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–ఉదయగిరి: పట్టణంలోని దళితవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తాహెరాలి హుస్సేనీ (కలీం) తిథి భోజనంలో భాగంగా అరటి పండ్లను ఎంఈఓతో కలిసి విద్యార్థులకు అందజేశారు. పాఠశాలల యొక్క ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామంలోని దాతలను సంప్రదించి తిథి భోజన ప్రాముఖ్యతను తెలియజేసి అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో తిథి భోజనం ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్,, ఉపాధ్యాయులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు చేపట్టాలి

ఎంఆర్‌ఓకి వినతిపత్రం అందజేసిన ఎంఆర్పిఎస్

విశాలాంధ్ర –రాపూరు : రాపూరు పంచాయతీలోని బిట్ 3 మద్దుల మడుగులో అక్రమ భూ ఆక్రమణలు, అక్రమ లే అవుట్లపై చర్యలు చేపట్టాలని తాహసిల్దార్ వెంకట స్వామికి రాపూరు మండలం ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సూచనలతో మంగళవారం తాహిసిల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేసామని మండ ల ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ అనుబంధం సంఘాల ఇంచార్జీ చింత గుంట అంకయ్య, ఎంఆర్‌పిఎస్ నూతన కమిటితో కలిసి వినతి పత్రం అందజేసామని తెలియజేసారు. ఈ సందర్భంగా చింతగుంట మాట్లాడుతూ మద్దుల మడుగులో అక్రమ లే అవుట్లను అరికట్టాలని, భూ అక్రమణలపై సమగ్ర విచారణ జరపాలన్నారు. దానికి స్పందించిన తాహిసిల్దార్ వేంకటస్వామి వాటిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపడతామని తెలియజేసారని అధికారులు స్పందించకపోతే ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లి ఉద్యమ కార్యచరణ తయారు చెస్తామని. రాపూరు మండల ఎంఆర్ పి ఎస్ నూతన కమిటి తోమండల ఇన్చార్జి చింతగుంట అంకయ్య తెలియజేసారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర–వలేటివారిపాలెం: మండలంలోని పోలినేని చెరువు గ్రామానికి చెందిన కర్నేటి మాల్యాద్రి, తండ్రి చిన్న మాలకొండయ్య సైకిల్ మీద సోమవారం రాత్రి 9 గంటలకు చుండి నుండి పోలినేని చెరువు గ్రామానికి బయలుదేరి వెళు తుండగా, చుండి గ్రామంలోని ఎంపియుపి స్కూల్ ఎదురుకు వెళ్లేసరికి, ఎదురుగా చుండి గ్రామనికి చెందిన చెరువుపల్లి లక్ష్మయ్య అనే కుర్రాడు తన మోటారు బైకును అతివేగంగా నడిపి సైకిల్‌ని గుద్దగా కర్నేటి మాల్యాద్రి తలకు రక్తగాయమై మరణించాడు. కర్నేటి మాల్యాద్రి తల్లి ఆదిమ్మ ఫిర్యాదు మేరకు వలేటివారిపాలెం ఎస్సై బాలు మహేంద్ర నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అసెంబ్లీ ప్రతిష్టను భ్రష్టు పట్టించిన చరిత్ర జగన్‌ది :కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజాస్వామ్యంగురించి మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి విమర్శించారు. నిన్న అసెంబ్లీ గేట్ వద్ద జరిగిన సంఘటన చూస్తే జగన్మోహన్ రెడ్డి శాడిస్ట్ తోపాటు తెలివితక్కువ దద్దమ్మ అని అందరికీ అర్థమైందన్నారు. నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తనదైన శైలిలో జగన్ పై, వైసీపీ క్యాడర్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీకి చెందిన ఇద్దరు కార్యకర్తలు చంపుకుంటే రాష్ట్రపతి పాలన పెడతారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇంకా జగన్‌కి పదవి మీద వ్యామోహం పోలేదని ఆయన వైఖరి నచ్చక ఆరుగురు ఎమ్మెల్యేలు గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారంటూ ఆయన బాంబ్ పేల్చారు. పోలీసులను అడ్డం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ఎన్నో అక్రమాలు చేశారని తమ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టారనిఆయన గుర్తుచేశారు. సిటీ నియోజకవర్గంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నానని చంద్రబాబు, బాలయ్యబాబు ఆశీస్సులతో పోరాటాలు చేశానని కోటంరెడ్డి వెల్లడించారు. 64 అక్రమ కేసులు పెట్టినా ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. అసెంబ్లీలో భువనేశ్వరమ్మను తిట్టిన వారు శాసనమండలిలో జిప్ విప్పిన సైకోలు అడ్రస్ లేకుండా పోయారంటూ ధ్వజమెత్తారు. తాము వైసీపీలాగా కక్షసాధింపు చర్యలకు దిగబోమని స్పష్టం చేశారు.ఆరు నెలలు కూడా పోరాటాలు చెయ్యలేక వైసీపీకి చెందిన పలువురు నేతలు తమ ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఏపీ రాజకీయాల్లో జగన్ త్వరలో కనుమరుగు అవడం ఖాయమని కోటంరెడ్డి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడల మధు,కపిర్ శ్రీనివాసులు, కువ్వరపు బాలాజీ, జహీర్,అంచూరి శ్రీనివాసులు నాయుడు, కొకు మహేంద్ర రెడ్డి, పుట్టా అజయ్, మొయిధీన్, నాగేంద్ర ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

దళితుల భూములను ఆక్రమించారు

విశాలాంధ్ర–ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ, సాయన కండ్రిగ అరుంధతీయులకు చెందిన ఇంటి నివేశన స్థలాల భూములను కొందరు భూస్వాములు ఆక్రమిం చడం జరిగిందని బాధితులు మంగళవారం తహసిల్దార్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరు మాట్లాడుతూ సాయన కండ్రికలో తమ పూర్వీకుల నుండి నివాసం ఉండడం జరిగిందన్నారు. అయితే కనీస వసతులు లేక కొందరు నెల్లూరు రూరల్ మండలంలోని పక్కనే ఉన్న మాదరాజు గూడూరు, పెనుబర్తి గ్రామాలకు వెళ్లి తమ పిల్లలను చదివించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఆ భూములను గతంలో కొందరు ఆక్రమించగా తాము కోర్టుకు వెళ్లి దానిని దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే ఇటీవల జరిగిన జగనన్న సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో కూడా సర్వే చేసిన సర్వే అధికారులు తమ భూములకు రాళ్లు వేసి కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల పక్కనే ఉన్న భూస్వామి తమ భూములను ఆక్రమించుకునేందుకు కొంతమేర మట్టిని కూడా ఎత్తివేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం 32 కుటుంబాలకు గాను ఐదు కుటుంబాలు అక్కడే ఉన్నాయని. కనీసం వసతులు కూడా నేటికీ లేకపోవడం విచారకరమన్నారు. అలాగే కేవలం మంచినీటి సదుపాయం కూడా లేకుండా హ్యాండ్ బోర్ వేసుకొని ఆ నీటిని తాగుతున్నామని వారు తెలిపారు. అసలు అక్కడ ఒక ఊరు ఉన్నదన్న విషయం కూడా చాలామందికి తెలియకపోవడం విచారకరమన్నారు. దక్షిణం తమకు న్యాయం చేయాలని తాసిల్దార్ని కోరడం జరిగిందని వారు తెలిపారు. వెంటనే స్పందించిన తాసిల్దార్ బ్రహ్మదేవమ్ గ్రామ రెవెన్యూ అధికారికి ఫోన్ చేసి ఈ అర్జీ పై తక్షణం రెండు రోజుల్లోగా నివేదిక తయారు చేసి తమకు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో సాయన్న కండ్రిగ అరుంధతీయులు పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN: L05005AP1990PLC011276

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ పిన్-524 002

మొబైల్: 88976 28787, ఇమెయిల్: cs@sharatindustries.com, వెబ్‌సైట్ : www.sharatindustries.com

30-జూన్-2024 తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సర కాలానికి ఆడిట్ చేయబడిన కన్సాలిడేటెడ్ & స్టాండలోన్ ఆర్థిక ఫలితాల సంగ్రహం

మొత్తం వెరసి రూ.లక్షలలో (షేర్ డేటా కాకుండా)

వ. సం.	వివరాలు	త్రైమాసికం ముగింపు			సంవత్సరం ముగింపు
		30-జూన్-24	31-మార్చి-24	30-జూన్-23	31-మార్చి-24
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం	9,014.37	6,452.88	8,007.15	30,274.69
2	మొత్తం ఖర్చులు	8,591.02	6,449.59	7,757.99	29,508.77
3	ఆ కాలానికి పన్నుకు ముందు నికర లాభం (పన్నుకు ముందు, ప్రత్యేకమైన మరియు/లేదా అసాధారణ ఐటెమ్‌లు	423.35	3.29	249.16	765.92
4	ఈ కాలానికి పన్నుతర్వాత నికర లాభం (ప్రత్యేకమైన మరియు/లేదా అసాధారణ ఐటెమ్‌ల తర్వాత)	305.58	35.56	179.84	587.30
5	ఈ కాలానికి మొత్తంగా సమగ్ర ఆదాయం (ఈ కానికి (పన్ను తర్వాత)కి కలిగియున్న లాభం మరియు ఇతరత్రా సమగ్ర ఆదాయం) (పన్నుతర్వాత)	305.58	36.26	179.84	587.99
6	ఈక్విటీ వాటా మూలధనం	2,391.25	2,391.25	2,391.25	2,391.25
7	పునర్ మూల్యాంకన నిల్వ మినహాయించి ఇతర ఈక్విటీ				6,001.36
8	ముఖ విలువ రూ.10 చొప్పునొక్కో వాటాకు ఆర్జనలు మౌలిక మరియు డైల్యూటెడ్ అయిన ఇపిఎస్ రూ.లలో	1.28	0.15	0.75	2.46

Note : 1. స్టాండలోన్ యొక్క ముఖ్య సంఖ్యలు ఈ క్రింది విధంగా:

వ. సం.	వివరాలు	త్రైమాసికం ముగింపు			సంవత్సరం ముగింపు
		30-జూన్-24	31-మార్చి-24	30-జూన్-23	31-మార్చి-24
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణ నుండి మొత్తం ఆదాయం	9,014.37	6,452.88	8,007.15	30,274.69
2	ఈ కాలానికి పన్నుకు ముందు నికర లాభం	423.35	3.29	249.16	765.92
3	ఈ కాలానికి పన్నుకు తర్వాత నికర లాభం	305.58	35.56	179.84	587.30

2). పైన పేర్కొనబడినది సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 కింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేసిన త్రైమాసిక ముగింపు ఆర్థిక ఫలితాల సవివరమైన స్వరూపానికి సంగ్రహరూపం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి స్వరూపం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) లో లభ్యమగును మరియు కంపెనీ వెబ్‌సైట్ www.sharathindustries.com లో చూడవచ్చును.

ప్రదేశం: నెల్లూరు

తేదీ: 22 జూలై 2024

ఎన్. ప్రసాద్ రెడ్డి,
మేనేజింగ్ డైరెక్టర్, (డిఐఎన్: 00069094)

నాగబాబుని కలిసిన జనసేన జిల్లా నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో జాతీయ మీడియా ప్రతినిధి జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సమక్షంలో జనసేన జిల్లా నాయకులు గునుకుల కిషోర్, వారిసీమణి విజయలక్ష్మి జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కార్యాలయం ఇన్చార్జి జమీర్, శ్రీరామ్, గుర్రంకిషోర్, హరి, శేఖర్, కోల విజయలక్ష్మి, ప్రశాంత్ గౌడ్, మురళి నాగిసెట్టి తదితరులు నాగబాబుని కలిశారు. కార్యకర్తల శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించబడిన క్రియాశీలక సభ్యత్వం మహాయజ్ఞంలా ముందుకు తీసుకువెళ్ళాలని నిన్నటి రోజున క్రియాశీలక సభ్యత్వంచేసుకొని దురదృష్టవశాత్తు కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలకు జనసేన పార్టీ తరపున సాయంగా ఐదు లక్షల రూపాయలు ఇస్తుంటే వారి బాధని తీర్చలేక పోయినా ఈ సాయం వారికెంతో ఉపయోగపడుతుంది. మనం చేసే ఈ ప్రయత్నం మన కార్యకర్తల కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అందరూ కష్టపడి సభ్యత్వం నమోదు చేయాలన్నారు. జిల్లాలో రెన్యువల్స్, కొత్త సభ్యత్వాలు ఎక్కువ సంఖ్యలో సాధించాలని తెలిపారు.

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు నాణ్యమైన వైద్యసేవలందించాలి

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ప్రభుత్వ వైద్యశాల సమన్వయకర్త

విశాలాంధ్ర -రాపూరు : ప్రభుత్వ వైద్య శాలలో రోగులకు కోసంనాణ్యమైన వైద్య సేవలు అందించాలని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల సమన్వయకర్త రమేష్‌నాథ్ తెలియజేసారు. రాపూరు మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని రమేష్ నాథ్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్య చికిత్స కోసం వచ్చిన రోగులను అక్కడ అందుతున్న వైద్యం గురించి, వైద్యుల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి విభాగానికి వెళ్లి ఓపి చీటీలు పొందే దగ్గర ఏవైనా సాంకేతిక ఇబ్బందులుఉన్నాయా, లేదా అని ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులు, రోగి సహాయకులతో మాట్లాడారు. అనంతరం ఆయన పలు రికార్డులను పరిశీలించారు. తదనంతరం వైద్యులతో సమావేశం నిర్వహించారు. ప్రయివేట్ ఆస్పత్రులకన్నా మెరుగ్గా వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. వైద్యశాలలో ఉన్న సమస్యలు, వైద్యుల కొరత గురించి డాక్టర్లు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సాను కూలంగా స్పందించిన ఆయన వైద్య శాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : విద్యుత్ భవన్‌లో మహిళ అధికారులకు, ఉద్యోగులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం మన కార్యాలయంలో ఏర్పాటు చేసినందుకు రెడ్ క్రాస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని దాని బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలన్నారు. ఒత్తిడిని నియంత్రించేందుకు యోగా, ధ్యానం వంటి విధానాలను అనుసరించాలని మరియు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందని కానీ చాలా మంది చివరి దశలో గుర్తించి తమ జీవితాన్ని కోల్పోతున్నారన్నారు. శరీరంలో ఏ భాగంలో నైనా క్యాన్సర్ రావచ్చునన్నారు. శరీరంలోని కణాలు అదుపులేకుండా పెరిగినప్పుడు క్యాన్సర్ వస్తుందన్నారు.మహిళలలో బ్రెస్ట్, కోలోరెక్టల్, ఊపిరితిత్తులు, గర్భాశయ, థైరాయిడ్ క్యాన్సర్లు ఎక్కువుగా వస్తుంటాయి. క్యాన్సర్ తొలిదశలో విపరీతమైన అలసట, ఆకలి తగ్గడం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి, మూత్రంలో రక్తం, రొమ్ము లేదా శరీరంలోని ఇతరభాగంలో గట్టి పడడం, చర్మం పసుపు రంగులోకి మారడం, చర్మంపై మార్పులు, దగ్గు, బొంగురు పోవడం వంటి సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. వీటిని గమనించి పరీక్షలు చేయించుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ,డాక్టర్ కన్యాకుమారి, పద్మజ విద్యుత్ శాఖమహిళ అధికారులుఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి:కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని డివిజనుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని అదనపు కమిషనర్ శర్మద ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని వివిధ డివిజనుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శర్మద మంగళవారం పర్యవేక్షించారు. స్థానిక ఆదిత్య నగర్,రాంజీ నగర్,చిల్డ్రన్ పార్కుప్రాంతాల్లో చెత్తను తరలిస్తున్న నగర పాలక సంస్థ ట్రాక్టర్ల డ్రైవర్లతో మాట్లాడారు. మద్రాస్ బస్టాండ్. ఏ.సి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్యకార్మికులతో మాట్లాడి వివిధ సూచనలు జారీ చేశారు. రోడ్డు వెంబడి ఉన్న యాచకుని మృతదేహాన్ని గుర్తించిన అదనపు కమిషనర్, పోలీసు వారికి సమాచారం అందించి, మృతదేహాన్ని తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సోమశేఖర పురం, పొగతోట ప్రాంతంలో పర్యటించి వివిధ ప్రాంతాల్లో పేరుకున్న చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త తరలింపు వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు వెంకటేశ్వర్లు, శేషయ్య, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో మంగళవారం కేంద్ర మంత్రిని కలిశారు. ఆ భేటీలో కార్మికులకు సంబంధించి వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. నెల్లూరు జిల్లా పరిధిలో అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, వారికి సంబంధించి స్కీమ్స్ వంటి అంశాలను కేంద్ర మంత్రితో చర్చించారు. అలాగే జాతీయ ఆహార భద్రతా చట్టం, ఉపాధి హామీ పథకం, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్, పీఎం స్వానిధి వంటి పథకాలపై కేంద్రమంత్రితో ఎంపీ వేమిరెడ్డి చర్చించారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర–లింగసముద్రం: మండల పరిధిలోని పెదపవని గ్రామంలో గలడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను , నెల్లూరు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పిల్లలకు వ్యక్తిగత శుభ్రత గురించి మరియు మెడిటేషన్ గురించి, హ్యాండ్ వాష్,పౌష్టికాహారం గురించిమరియు 7 ఆరోగ్య సూత్రాలు గురించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఫ్లోరోసిస్ పై డాక్టర్ దివ్య ఫ్లోరోసిస్ గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ స్నేహలత లింగసముద్రం డాక్టర్ అనురాధ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఖాదర్, పరిమళ, కృష్ణవేణి, అంకమ్మ, యశోద ఆరోగ్య కార్యకర్త జోగేశ్వరరావు, ఆశా కార్యకర్త సుల్తాన్ బి పాల్గొన్నారు. స్కూల్లో పిల్లలందరకు టెస్టులు, నిర్వహించడం జరిగింది.డాక్టర్ పెంచలయ్య అంబేద్కర్ గురుకులం,పరిసరాల పరిశుభ్రత మరియు శానిటేషన్ ,నిర్వహణ పై సంతృప్తిని మరియు స్కూల్ ప్రిన్సిపల్ స్నేహలత ని అభినందించారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

విశాలాంధ్ర–బిట్రగుంట: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ సమీపంలో కృష్ణపట్నం నుండి ఎరువుల లోడుతో విజయవాడ వెళుతున్న గూడ్స్ రైలు మంగళవారం తెల్లవారుజామున పట్టాలు తప్పింది విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పట్టాలు తప్పిన గూడ్స్ బోగీలను పట్టాల మీదికి ఎక్కించేందుకు మరమ్మతులు చేపట్టారు దాంతో తాత్కాలికంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది కొన్ని రైళ్ళను మూడవ లైను మీదకు దారి మళ్లించగా మరికొన్ని రైళ్లు ఆలస్యంగా నడి చాయి ప్రమాద స్థలాన్ని రైల్వే ఉన్నతాధి కారులు పరిశీలించి ప్రమాధానికి గల కారణాలను విచారిస్తున్నారు.

జాషువాకు ఘన నివాళులు

విశాలాంధ్ర–కందుకూరు రూరల్ :మహాకవి, కవి కోకిల, పద్మ విభూషణ్, గబ్బిలం కావ్య సృష్టికర్త, విశ్వ నరుడు గుర్రం జాషువా 73వ వర్ధంతి సందర్భంగా జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాషువా సాహిత్య సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కుల మతాలు గీచిన గీతలజొచ్చి పంజరాన కట్టువడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన తరుగు లేదు నాకు విశ్వనరుడును నేను అని గర్వంగా ప్రకటించుకున్న సాహితీ ధ్రువతార గుర్రం జాషువా అని, పేదరికం ఆకలి నా గురువులని ఎంచి కవిత్వంలో ఎంత కోయిల పాట వృధయయ్యెనో కదా చిక్కుచీకటి వనసీమలందు, యెంత రత్నకాంతి యెంత శాంతి ప్రకృతి గర్భమందు భగ్నమైపోయెనో పుట్టరానిచోట పుట్టుకతన అని తన కవిత్వానికి అస్పృశ్యత లేదు కనుక కవిగా చూసిన అస్పృశ్యత సమాజంలో సభ్యుడే కనుక అతను అస్పృశ్యుడే అని సమాజం ఆయన్ని దూరం పెట్టింది. జీవిత పర్యాంతరం ఆయనలో ఈ ఘర్షణ కొనసాగుతూనే ఉందని వక్తలు మాట్లాడారు. జాషువా సాహిత్యం లోకానికి వెలుగు పంచిన దివిటి లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలోజాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాండ్ల హరి ప్రసాదు, మాజీ కౌన్సిలర్ రేణమాల అయ్యన్న, పలనాటి వీరాచార జానపద కళాకారులు కిన్నెర బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332